## అడల్ట్స్ ఓన్లీ కథ

జె. బాలవర్ధిరాజు

# అమెరికా అబ్బాయి తెలుగింటి అమ్మాయి

అది బేగంపేట విమానాశ్రయం.

అమెరికా నుండి వస్తున్న ఆదిత్య కోసం రాఘవరావు, అతని కూతురు ప్రమద అరగంట నుండి ఎదురు చూస్తున్నారు.

''వ్వాట్ డాడ్! అమెరికా విమానం కూడా లేటేనా?'' అసహనంగా అన్నది ప్రమద తండ్రితో.

''వెయిట్ బేబీ! వెయిట్'' అంటూ టీ.వి. స్క్రీన్ వైపు చూడసాగాడు రాఘవరావు.

కొద్దిసేపటికి అమెరికా నుండి ఫ్లైట్ వచ్చినట్టు టి.వి. స్క్రీన్ మీద కనబడడంతో ఆ తండ్రీ కూతుళ్ళిద్దరూ ఆత్రుతతో ఆదిత్య గురించి ఎదురుచూడసాగారు.


ఆదిత్య చాలాసేపటికి చిన్న సూట్‌కేస్‌తో బయటకు వచ్చాడు.

''హాయ్ బావా!'' అంటూ షేక్ హేండ్ ఇచ్చింది ప్రమద.

ప్రమదను చూసే సరికి 'తను ఉన్నది అమెరికాలోనా? హైదరాబాద్ లోనా?' అనే అనుమానం కలిగింది ఆదిత్యకు.

లంగా, ఓణీతో రెండు జడలు వేసుకుని, చేతులకు గోరింటాకు పెట్టుకుని, చేతులనిండా గాజులు, కాళ్ళకు వెండిపట్టీలు పెట్టుకుని పదహారణాల తెలుగింటి ఆడపడుచులా కనిపిస్తుందనుకున్నాడు. కానీ.. ప్రమద టైట్‌ప్యాంట్, టైట్ టీ షర్ట్ వేసుకుంది. బాబ్డ్ హెయిర్, పెదవులకు ఎర్రగా లిప్‌స్టిక్ పూసుకుని చెవులకు పొడుగాటి లోలాకులు ధరించి ఉంది.

తను ఊహించుకున్నది వేరు. ప్రమద ఉన్నది మరో



తీరు. అతను అమెరికాలో ఉంటున్నా తెలుగన్నా తెలుగు సంస్కృతీ, సంప్రదాయాలన్నా ఎంతో ఇష్టం. అందుకే తెలుగింటి అమ్మాయినే పెళ్ళి చేసుకోవాలని తల్లిదండ్రులతో పోట్లాడి హైదరాబాద్ వచ్చాడు.

ఆదిత్య తండ్రి మహేంద్ర ఇరవై ఏళ్ళ క్రితమే అమెరికాలో స్థిరపడ్డాడు. అక్కడే సాఫ్ట్‌వేర్ కంపెనీలను పెట్టుకుని బాగా సంపాదిస్తూ కొడుకును కూడా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌నే చేసాడు. అమెరికాలోని న్యూజెర్సీలో 'మహేంద్ర' అంటే తెలియని వారు చాలా తక్కువమంది ఉంటారంటే అతిశయోక్తి కాదు.

ఓ పెద్ద మల్టీనేషన్ కంపెనీ అధిపతి కూతురును తన కోడలిగా చేసుకోవాలని మహేంద్ర అభిమతం. కానీ ఆదిత్య మాత్రం 'నేను తెలుగమ్మాయినే పెళ్ళి చేసుకుంటాను' అని తెగేసి చెప్పేసి హైదరాబాద్ వచ్చేసాడు.

మేనమామకు ఓ కూతురు ఉందని హైదరాబాద్ వచ్చాడు. ఎంతో ఆశగా వచ్చిన ఆదిత్యకు విమానాశ్రయంలోనే ప్రమద పూర్తిగా నిరాశపరచిందతనిని.

కారులో ఆదిత్య పక్కనే కూర్చుంది ప్రమద. రాఘవరావు ముందు సీట్లో డ్రయివర్ పక్కన కూర్చున్నాడు.

ప్రమద ఇల్లు చేరేంత వరకు ఆంగ్లంలోనే లొడ లొడ వాగింది. 'చక్కగా తెలుగులో మాట్లాడవచ్చుగా' అని అనుకున్నాడు. ప్రమద ఇంగ్లీష్‌లో అడిగితే తెలుగులోనే సమాధానమిస్తున్నాడు ఆదిత్య.

పావుగంటలో ఇల్లు చేరుకున్నారు.

''హౌ ఆర్ యూ ఆదిత్యా!'' అడిగింది శకుంతల.

''బాగున్నానత్తయ్యా!'' తెలుగులో సమాధానమిచ్చాడు ఆదిత్య.

గంటసేపటి నుండీ గమనించాడు ఆ ఇంట్లో ఆంగ్లం తప్ప ఒక్క తెలుగు ముక్క కూడా వాళ్ళు మాట్లాడడం లేదని. తెలుగువాళ్ళయి ఉండి తెలుగు మాట్లాడకుండా ఇంగ్లీషెందుకు మాట్లాడుతున్నారో అర్థంకాలేదు ఆదిత్యకు. తెలుగంటే అంత నామోషా?

'అదే అమెరికాలో అయితే తమ ఇంట్లో తెలుగే మాట్లాడుకుంటాం. కానీ తెలుగుదేశంలో (పార్టీకాదు) మాత్రం ఎక్కడ చూసినా ఇంగ్లీష్‌లోనే మాట్లాడడానికి ప్రయత్నిస్తుంటారు. ఎంత హైటెక్ యుగమైనా మాతృభాషను మరచిపోవాలా?'

మేడమీద కూర్చుని ఉన్న ఆదిత్య దగ్గరికి వచ్చి అతని ప్రక్కనే కూర్చుంది ప్రమద. అలా కూర్చుంటున్నప్పుడు ఆమె అతని భుజానికి మెత్తగా తాకింది. కావాలనే అలా తాకించింది.

''ఏంటి సంగతి?'' అడిగాడు ఆదిత్య.

''అందమైన మరదలిని ప్రక్కన పెట్టుకుని ఏంటి సంగతి అని అడుగుతున్న బావను నిన్నే చూస్తున్నాను. ఇదే ఇంకొకరైతేనా?'' అంటూ మరింత దగ్గరికి జరిగింది ప్రమద.

''ఆ! ఇంకొకరైతే ఏం చేసేవారేమిటి?'' ఆశ్చర్యంగా అడిగాడు.

''అమెరికాలో ఉంటున్నావు. ఆ మాత్రం తెలియదా?'' కన్నుగొట్టి అన్నది ప్రమద.

''నాకేమీ తెలియదు. అక్కడ మరదళ్ళు లేరుగా''

''మరదళ్ళు లేకపోతేనేం? గాళ్‌ఫ్రెండ్స్ ఉంటారుగా''

''నాకే గాళ్ ఫ్రెండ్ లేదు''

''ఇంత అందమైన అబ్బాయికి గాళ్‌ఫ్రెండ్ లేదంటే నమ్మాలా?''

అంటూనే అతన్ని గట్టిగా కౌగిలించి ముద్దుపెట్టింది. అలా చేస్తుందని ఊహించని ఆదిత్య ఆమె ప్రవర్తనకు ఆశ్చర్యపోయాడు. అతని ఛాతీకి మెత్తమెత్తగా తగులుతున్నాయి ఆమె టీషర్ట్‌లోని అందాలు.

''ఏయ్! ఏమిటిది బయట?'' అన్నాడు ఆమెని నెట్టివేస్తూ.

''మరి ఇంట్లోకి పోదామా?'' నవ్వుతూ అన్నది ప్రమద.

''పెళ్ళికాకుండానే..''

ఆ మాటకు వింతగా నవ్వింది ప్రమద. అమెరికా అబ్బాయి నోటి నుండి ఆ మాట వినేసరికి పకపకా నవ్వసాగింది.

ప్రమద ఎందుకు నవ్వుతుందో అర్థం కాలేదు గాని ప్రమద వ్యక్తిత్వం ఎలాంటిదో అర్థమైంది ఆదిత్యకు. అమెరికాలోని అమ్మాయిలకంటే ఫాస్ట్‌గా ఉందనుకున్నాడు.

''ఏంటి బావా! ఆశ్చర్యంగా చూస్తున్నావు. నేను అందంగా లేనా? లేక నేనంటే ఇష్టం లేదా?''

''పెళ్ళిగాక ముందు ఇలాంటివన్నీ నాకిష్టముండదు''

''ఆ మాట అనాల్సింది నేను నువ్వు కాదు. అమెరికాలో ఉంటూ అలా భయపడుతున్నావేం? కొంప దీసి నువ్వు మగాడివి కాదా?''

ఆ మాటతో కోపం వచ్చింది ఆదిత్యకు. వెంటనే ప్రమదను గట్టిగా వాటేసుకుని అందిన చోటల్లా కసి కసిగా నలుపుతూ ముఖమంతా ముద్దులు



## తారలూ పేర్లూ

**తెలుగులో నటిస్తున్న తారలు తమిళ రంగానికి వెళ్లేసరికి తమ పేర్లు మార్చుకోవడం ఈమధ్య ఫ్యాషనైపోయింది. ఒక్క మగాడు సినిమాలో నటిస్తున్న బాలీవుడ్ భామ నిషా కొఠారీ తమిళ రంగానికి కూడా వెళ్తోంది. అక్కడ ఆమె తన పేరును 'అమోహ' అని మార్చుకుందిట. అలాగే ఫర్జానా తన పేరుని 'జెన్నీ'గా మార్చుకుని తమిళనాట అడుగుపెడుతోంది. మరో యువ తార కౌష కూడా 'సారా' అనే పేరుతో కోలీవుడ్‌కి వెళ్తోంది. వీళ్లకి ఆయా పేర్లు అక్కడ ఎంతవరకూ కలిసొస్తాయో చూద్దాం.**

పెట్టసాగాడు. ఎర్రగా మెరుస్తున్న ఆమె పెదవులను గాఢంగా చుంబించి కింది పెదవిని గట్టిగా కొరికాడు.

ఊహించని పరిణామానికి ముందు బిత్తరపోయినా బావ తన దారిలోకి వచ్చా డనుకుని తమకంగా అతన్ని తనకేసి అదుముకుంది. అతని చేతులు ఆగ కుండా ఆమె శరీరం మీద నాట్యం చేయ సాగాయి. ''బావా!'' అంటూ లతలా అల్లుకుపోసాగింది.

కొద్దిసేపు బిగికౌగిట్లో పువ్వులా నలిపి అన్నాడు.

''ఇప్పుడు ఒప్పుకుంటావా నేను మగాడినే నని?''

''ఈమాత్రం దానికే ఎలా తెలుస్తుంది?'' కన్నుగొట్టి అన్నది.

''మరెలా తెలుస్తుంది?''

''బెడ్‌మీద... రా బావా! నా బెడ్‌రూంలోనికి పోదాం'' అంటూ చేయి పట్టుకుంది.

'ఛీ.. ఇంతగా బరితెగించి మాట్లాడుతుందే మిటి?' అని మనసులో అనుకుని

''సారీ ప్రమదా! మొదటి కలయిక మధు రాతి మధురంగా జీవితాంతం గుర్తుండిపోయేలా ఉండాలనేదే కోరిక. అదీ మొదటిరాత్రినాడే నా భార్యతో జరగాలనేదే నా అభిలాష. అంతేకాని ఇలా కక్కుర్తిపడడం నాకు ఎంత మాత్రం ఇష్టంలేదు'' అంటూ గబగబా మేడ దిగిపోయాడు ఆదిత్య. ఆశ్చ ర్యంలో చేష్టలుడిగి అతను వెళ్ళిన వైపే చూస్తుండిపోయింది ప్రమద. ఏకాంతం దొరికితే రెచ్చిపోయి అదరగొడతాడను కుంటే... బెదిరిపోతున్న ఆదిత్యను ఆశ్చ ర్యంగా చూడసాగింది.

తన అందాలను చూసి ఆ'కట్టుకో వాల'ని ఆశపడ్డ ప్రమదకు తీవ్ర నిరాశనే ఎదురైంది. ఆమెకు తెలియదు తన విప రీత చేష్టలే తనకొంపముంచాయని.

నిజానికి ప్రమదను పెళ్ళి చేసుకుం దామనే ఉద్దేశ్యంతోనే హైదరాబాద్ వచ్చాడు. కాని అతని అంచనాలకు భిన్నంగా అతిగా ప్రవర్తించడంతో అతని మనస్సు పాడైపోయింది.

ఆదిత్య ఆ సాయంత్రం రాఘవరావు ఎంత వద్దన్నా, శకుంతల ఎంత బతిమిలాడినా ఉండ కుండా సిరిసిల్లకు తన చిన్న మామయ్య ఇంటికి బయలుదేరాడు.

ఆదిత్య సిరిసిల్ల చేరేసరికి చీకటిపడిపో యింది. అడ్రస్ వెదుక్కుంటూ ఇల్లు చేరి తలుపు కొట్టాడు. కొద్దిసేపటికి తలుపులు తెరు చుకున్నాయి. అంతే! ఒక్కక్షణం అతని కళ్ళు జిగేల్‌మన్నాయి. ఎదురుగా పట్టుపరికిణీ, లంగా, రెండు జడలు వేసుకుని నిలుచుంది ఓ అమ్మాయి.

''ఎవరు కావాలండీ!'' అడిగిందా అమ్మాయి.

''మీరే కావాలండీ!'' అంటూ నవ్వుతూ చొరవగా ఆమెను రాసుకుంటూ లోపలికి వచ్చాడు.

''ఎవరండీ మీరు?'' కోపంగా అడిగింది.

'' చెప్పుకోచూద్దాం'' అన్నాడు కుర్చీలో కూర్చుంటూ. ఎంత ఆలోచించినా అతనెవరో గుర్తుకురాలేదా అమ్మాయికి.

''పిచ్చి మధురా! నేను నీ బావను. ఆది త్యను''

''క్షమించండి బావగారూ! మీరె వరో తెలియక..''

''ఫర్వాలేదు మరదలా! అవునూ ఎవరూ కనిపించడం లేదు. అత్తయ్య, మామయ్యలు ఎక్కడికి వెళ్ళారు?'' ఇంట్లోకి చూస్తూ అన్నాడు ఆదిత్య.

''అమ్మానాన్నలు పెళ్ళికని ఊరె ళ్ళారు. రేపు మధ్యాహ్నంకల్లా వస్తారు''

''అయితే... ఈ రాత్రంతా మనిద్దర మేనన్నమాట'' ఆమె కళ్ళల్లోకి సూటిగా చూస్తూ అన్నాడు ఆదిత్య.


చటుక్కున కళ్ళను పక్కకు తిప్పుకుంది మధుర. మధురలో భయం తాలూకు ఛాయలు ఆదిత్య కళ్ళను దాటిపోలేదు. చిన్నగా నవ్వుకు న్నాడు ఆదిత్య.

మధుర చకచకా వంట చేసింది. ఇద్దరూ కలిసి కబుర్లు చెప్పుకుంటూ భోజనం చేయసా గారు. భోజనం చేస్తున్నంతసేపు మధురను పరి శీలించసాగాడు. పొరపాటున కూడా చేయి తగి లించడం గాని, తన శరీరాన్ని ఏమాత్రం కనిపిం చకుండా చాలా జాగ్రత్తపడడం గమనించాడు. లంగా ఓణీలో ముద్దబంతిపూవులా ఉన్న మధు రను మురిపెంగా చూసుకుంటూ భోజనం పూర్తి చేసాడు.

''బావగారూ! మీరు ఆ గదిలో పడుకోండి. నేనిక్కడ పడుకుంటాను'' అన్నది పక్కపాడిని అందిస్తూ.

''అలాగే'' అంటూ తనకు కేటాయించిన గదిలోకి వెళ్ళి తలుపులు వేసుకున్నాడు. అతనికి మధుర పూర్తిగా నచ్చింది. మధురను పరీక్షించా లనుకున్నాడు.

పన్నెండు దాటినా నిద్రపట్టలేదు ఆదిత్యకు. మెల్లగా లేచి తలుపులు తెరచుకుని మధుర ఉన్న




## పుస్తకాల పురుగు

**అమీషా పటేల్ కెరీర్ ఇటీవల కాలంలో కాస్త (కాన్తేంటీ.. బాగానే అనుకోవచ్చు) స్లో అయింది. బోల్డు తీరిక దొరుకుతుండడంతో నవలలు, కథలు తెగ చదివేస్తోందిట. స్వతహాగా పుస్తకాల పురుగు అయిన అమీషా- ఓ నవల చదవడం మొదలెట్టిం దంటే ఇక అది పూర్తయ్యేదాకా అలా చదువుతూనే వుంటుందిట. అఫ్‌కోర్స్ ఆమె చదివేవన్నీ ఇంగ్లీషు నవలలే లెండి. ఆర్కె నారాయణ్ లాంటి ఇండి యన్ రైటర్స్ రచనలు కూడా చదువుతుంటుందిట. 'నిజంగా పుస్తకాలు చదువుతుంటే టైమే తెలీదు' అనేది అమీషా ఉవాచ.**



గది దగ్గరికి వెళ్ళి తలుపులు తట్టాడు. కొద్దిసేపటికి తలుపులు తెరచుకున్నాయి.

''ఏం కావాలి బావా!'' అన్నది ఆవులిస్తూ.

''నువ్వే కావాలి'' అంటూ గబుక్కున మధురను కౌగిలించుకున్నాడు.

''ఛీ...వదులు బావా! ఏంటిది?'' అంటూ అతన్ని నెట్టేసింది మధుర.

''ఒక్కసారి'' అంటూ ఆమెను ఎత్తుకుని మంచం మీద పడేసాడు.

''బావా! మర్యాదగా చెబుతున్నాను. బయటికి వెళ్ళిపొండి'' అంటూ లేచి నిలబడింది.

''బావనే కదా! నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను'' దగ్గరికి వస్తూ అన్నాడు ఆదిత్య.


''బావ అయితే మాత్రం ఒప్పుకోవాలా? నన్ను పెళ్ళి చేసుకున్నాక అప్పుడు చూద్దాంగాని ముందు బయటకి వెళ్ళండి'' కోపంగా అరిచింది.

''ఒక్కసారి ప్లీజ్!''

''ఇలాంటివి నాకిష్టం లేదు బావా! పెళ్ళయ్యాక నా భర్తకే నా కన్యాత్వాన్ని అర్పిస్తానే తప్ప నీలాంటి కాముకుడికి కాదు''

''నేను కాముకుడిని కాదు. నీక్కాబోయే






భర్తను''

''అలా అని ఎవరన్నారు? ఒకవేళ మా అమ్మానాన్నలు ఒప్పుకున్నా నీలాంటి కామాంధుడిని మాత్రం నే చస్తే పెళ్ళి చేసుకోను''

## సినిమాలకు విద్య గుడ్‌బై?

**బాలీవుడ్‌లో బిజీ అవుతున్న విద్యాబాలన్ సినిమాలకు గుడ్‌బై చెప్పబోతున్నట్టే వుంది ఆమె తీరు చూస్తుంటే! జాన్ అబ్రహాంతో ఆమె దోస్తీ ఇటీవల బాగా పాపులర్ అయింది. అయితే బిపాషాతో జాన్ 'అనుబంధం' అందరికీ తెలుసు. అలాంటప్పుడు విద్య- జాన్‌కి చేరువ చేరువెలా అవుతుంది కదా! ఆ మాటే విద్య కూడా అందీమధ్య. అసలు ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని తేల్చి చెప్పింది. కానీ తను త్వరలోనే తగిన వరుడ్ని చూసి పెళ్లాడి జీవితంలో సెటిల్ అవుతానంటోంది విద్య. మరి ఆ పెళ్లికొడుకెవరో?**

''అదీ చూద్దాం ఎలా పెళ్ళిచేసుకోవో?''

''ఈ జన్మకు అది జరగని పని''

''శభాష్! మరదలా! శభాష్! నా పరీక్షలో నువ్వు గెలిచావు. నేను నువ్వనుకుంటున్నట్టు కాముకుడిని కాదు. నీ ప్రేమికుడిని. నువ్వు నాకు బాగా నచ్చావు'' అంటూ ఆమె నుదుటి మీద ముద్దుపెట్టాడు.

''ఏంటి బావా మీరనేది?'' ఆశ్చర్యపోతూ అడిగింది మధుర. అమెరికా నుండి తను ఎందుకు హైదరాబాద్ వచ్చాడో తెలియజేసాడు.

''అక్క ప్రమద నాకన్నా అందగత్తె. పైగా కోటీశ్వరులు. ఆమెనెందుకు కాదంటున్నారు?'' అడిగింది మధుర.

''అవన్నీ ప్రస్తుతం అనవసరం. నన్ను పెళ్ళిచేసుకోవడం ఇష్టమా? కాదా? అది చెప్పు ముందు''

''ఆ సంగతి అమ్మానాన్నలను అడగండి'' సిగ్గుపడుతూ అన్నది.

''ముందు నీకు నేను నచ్చాలిగా''

''ఛీ...పొండి బావగారూ!'' అంటూ పారిపోయింది అక్కడి నుండి.

ఆమె ముఖంలోని సిగ్గు దొంతరలు, పెదవులపై దోబూచులాడే చిరునవ్వు చెప్పకనే చెప్పింది ఆమె సమాధానం ఏమిటో.

ఆ రాత్రి నిశ్చింతగా పడుకున్నాడు ఆదిత్య.

సరిగ్గా పదిహేను రోజులకు- ఒకే మంచం మీద ఇద్దరూ.

''మధురా నా జీవితాన్ని మధురం చేయడానికి దివి నుండి భువికి దిగి వచ్చిన అద్భుత అప్సరసవు నువ్వు. నన్ను కాదంటావనుకున్నాను'' అన్నాడు ఆమె పెదవులను ముద్దాడుతూ.

''ఆరోజు మీరు నన్ను రేప్ చేసి ఉంటే తప్పకుండా ఛీ అనే దాన్నే''

''అంతటి నీచుడిని కాదు నేను''

''తెలుసు. అందుకే మిమ్మల్ని...''

ఇక మాట్లాడించదలచుకోలేదామెను. ఆమె పెదవులను అందుకుని ఓ సుదీర్ఘ గాఢ చుంబనం చేసిన తర్వాత గాని వదిలిపెట్టలేదు.

అప్రయత్నంగా అతని వీపుమీద ఆమె చేతులు బిగుసుకున్నాయి. మెల్లగా ఆమె నుండి ఆమె దుస్తులు మంచం కిందికి చేరిపోయాయి. సిగ్గుతో సిగ్గుల మొగ్గయిపోతూ ముడుచుకుపోసాగింది.

పాలరాతి విగ్రహంలా మిలమిల మెరిసిపోతున్న మధురను చూస్తే అతనికి రుక్మిణీ కళ్యాణంలోని పద్యం గుర్తుకు వచ్చింది.

''అళినీలాలక బూర్ణచంద్రముఖి నేణాక్షిం బ్రవాళాధరం
గలకంఠిన్ నవపల్లవాంఘ్రియుగళన్ గంధేభ కుంభస్తనిం
బులిన శ్రోణి నిభేంద్రయాన నరుణాంభోజాతహస్తన్ మహో
త్పల గంధిన్ మృగరాజ మధ్యగని విభ్రాంతాత్ములైరందరున్''

తేట తెలుగు అమ్మాయిని భార్యగా పొందానన్న తృప్తితో చెలరేగి పోయాడు ఆదిత్య. వారిద్దరి మధ్య ఆ రాత్రి తియ్యగా కరిగిపోసాగింది.

☆